ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

శుక్రవారము, జూన్ 5, 2009

13 వ శా. స. I స. వాల్యూం -- I నంబరు -- 3

సంవత్సరము - 1931, జ్యేష్ఠం - 15

## FRIDAY, THE 5th JUNE, 2009

## 13 L.A. I S. VOL-- I No. - 3

15 - Jyeshtha, 1931 - S.E.

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి |
| కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారాం |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ ఎ. రామిరెడ్డి<br>శ్రీ టి. రామచందర్<br>శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సత్య సాయిలక్ష్మి<br>శ్రీమతి ఎస్.ఎ.జ్యోతి<br>శ్రీ జి. వెంకట కృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ జి.ఎల్. నర్సింహారావు<br>శ్రీమతి వి. ప్రభ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి టి. సుశీల |

------------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పదమూడవ శాసనసభ)
(మొదటి సమావేశము : మూడవరోజు )
శుక్రవారము, జూన్ **5, 2009**
సభ ఉ. గం. **10.30** లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

## విషయ సూచిక

1. ప్రమాణము లేక ప్రతిజ్ఞా స్వీకారము
2. **సంతాప తీర్మానము**
   ఆంధ్రప్రదేశ్ శాసన సభ్యులు డా.కె.రేవతీపతిగారి మృతిపట్ల
3. ప్రకటన
   (ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్‌గారు చేయు ప్రసంగం గురించి)

---------

## ప్రమాణము లేక ప్రతిజ్ఞా స్వీకారము

మిస్టర్ స్పీకర్ : సమ్ ఆఫ్ ది మెంబర్స్ ఇంకా ఓత్ తీసుకోలేదు. పరిటాల సునీత గారు. ఇంకా ఐదుగురు శాసన సభ్యులు ప్రమాణ స్వీకారం చేయవలసి వుంది. వారి పేర్లు చదువుతాను. శ్రీ సి.కె. జయ చంద్రా రెడ్డి గారు, కె.ఇ. కృష్ణ మూర్తి గారు, టి. ప్రకాష్ గౌడ్ గారు, కె. సుధాకర్ గారు, కె. వెంకట ప్రసాద్ గారు.

| S.No. | Name of the Member | Name of the Constituency | Language in which oath was taken |
|---|---|---|---|
| 1. | Smt.Paritala Sunithamma | Raptadu | Telugu |
| 2. | Sri K.Sudhakar | Madaksira (SC) | Telugu |
| 3. | Sri K.Venkat Prasad | Kadiri | Telugu |

## సంతాప తీర్మానము

### ఆంధ్రప్రదేశ్ శాసన సభ్యులు డా.కె.రేవతీపతిగారి మృతిపట్ల

DR.Y.S.RAJASEKHARA REDDY: Speaker Sir, I beg to move:

"That this House places on record its deep sense of sorrow at the demise of Dr.K. Revatipati, Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

MR.SPEAKER: Motion moved.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, మొన్న జరిగిన ఎన్నికలలో మనందరితోబాటు ఒకడిగా, 294 మంది శాసన సభ్యులలో ఒకడిగా రేవతీపతి గారు ఎన్నికయ్యారు. వారు యివ్వాళ యిక్కడ పదవీ బాధ్యతలకు సంబంధించిన ప్రమాణ స్వీకారం చేయవలసిన సందర్భంలో, అది కాకుండా రేవతీపతి గారి సంతాప తీర్మానాన్ని నేను ఈ రోజు సభలో ప్రవేశపెట్టవలసి వస్తున్నందులకు నాకు చాలా బాధగా వుంది అధ్యక్షా. నిజంగా యిది అత్యంత దురదృష్టకరమైన సంఘటనగా భావిస్తున్నాను. రేవతీపతి గారు కనీసం పదవీ ప్రమాణ స్వీకారం కూడా చేయకముందే చనిపోవడం జరిగింది. వారు చాలా చిన్న వయసులోనే చని పోవడం జరిగింది. ఆయన 1959 వ సంవత్సరం డిసెంబర్ 7 వ తేదీన పుట్టారు. ఆయనకు యిప్పటికి 48 సంవత్సరాల వయసు 49 సంవత్సరాలు కూడా పూర్తి కాలేదు.

ఆయనకు మే 31 వ తేదీన తీవ్రమైన గుండె పోటు వస్తే, విశాఖపట్నంలోని కేర్ హాస్పటల్‌లో చేర్పించారు. ఆయన ప్రాణాలను కాపాడటానికి డాక్టర్లు ఎంతగానో కృషి చేశారు. హైదరాబాదు నుండి ప్రముఖ కార్డియాక్ ఫిజీషియన్ డా. సోమరాజు గారు కూడా వెళ్లి పరీక్షించారు. గుండెకు సంబంధించిన సమస్యకు కొంత పరిష్కారం వచ్చినా, మళ్లీ కిడ్నీ మిగిలిన ఆర్గన్స్ కొంత ఫెయిల్ కావడం మూలంగా మొన్న మంగళ వారం రెండవ తేదీ నాడు మధ్యాహ్నం 1.30 గంటలకు రేవతీ పతి గారు తమ తుది శ్వాస వదిలారు. రేవతీపతి గారికి వైద్యులుగా మంచి పేరు వుంది. వైద్య సేవలో వారు పూర్తి స్థాయిలో రోగులకు ఉపయోగపడాలనీ, అందులోనూ మరీ పేద ప్రజలకు బాగా ఉపయోగపడాలి అని అనుకునే వారు. ఆయన ఆసుపత్రి ఎప్పుడూ కూడా రోగులతో కిటకిటలాడుతూ ఉండేది. వైద్య వృత్తిని ఆయన ఒక వ్యాపారంలాగా కాకుండా , ఒక బ్రతుకు తెరువులాగా కాకుండా కేవలం ప్రజా సేవయే పరమావధిగా భావించారు.

రాజకీయాలలోకి 1992 సంవత్సరంలో వారు రావడం జరిగింది. వారు 1992 వ సంవత్సరంలో యువజన కాంగ్రెస్‌లో మాజీ పార్లమెంట్ సభ్యులు కణితి విశ్వనాథం గారికి శిష్యుడుగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. తర్వాత తెలుగు దేశం పార్టీలో చేరి 1999 వ సంవత్సరంలో తెలుగు దేశం పార్టీ తరఫున పోటీ చేసి శాసన సభ్యులుగా ఎన్నికై అసెంబ్లీకి వచ్చారు.

ఉ.10.40

2004 వ సంవత్సరంలో స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికలలో దిగి గట్టిపోటీనే ఇచ్చారు గానీ ఓడిపోయారు. తర్వాతి కాలంలో ఆయన మళ్లీ కాంగ్రెస్ పార్టీలోకి పునఃప్రవేశం చేశారు. మొన్న జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా టెక్కలి నియోజకవర్గం నుంచి పోటీ చేసి శాసనసభ్యునిగా ఎన్నికయ్యారు. సరిగ్గా వారం రోజుల క్రితం, ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత, రాష్ట్ర రెవెన్యూ శాఖామాత్యుల ఆధ్వర్యంలో జరిగిన సమీక్షా సమావేశంలో డాక్టర్ రేవతీపతిగారు ఎంతో ఉత్సాహవంతంగా పాల్గొని తమ ప్రాంత సమస్యలను గురించి, వాటి పరిష్కారం గురించి చాలా నిబద్ధతతో మాట్లాడిన విషయాన్ని ఇక్కడ ప్రస్తావిస్తున్నాను. ఆయన ఈరోజు మనతో ఇక్కడ లేకపోయినా ఆయన నిబద్ధతను మనమందరమూ కొనియాడుతూ, ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నాను. మొన్న బుధవారము నాడు కాశీబుగ్గలో రేవతీపతిగారికి అధికార లాంఛనాలతో అంత్యక్రియలు జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిగా రెవెన్యూ శాఖామాత్యులు ధర్మాన ప్రసాదరావుగారు, ట్రాన్స్‌పోర్ట్ మినిస్టర్ శత్రుచర్ల విజయరామారావుగారు, ఇంకా ఆ జిల్లాకు సంబంధించిన శాసనసభ్యులందరూ కూడా ఆయన అంత్యక్రియల్లో పాల్గొనడం జరిగింది. దివంగత శాసనసభ్యుడు డాక్టర్ కొర్ల రేవతీపతిగారి ఆకస్మిక మృతి పట్ల ఈ సభ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తోంది. ఆయన కుటుంబ సభ్యులకు కూడా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాం . ప్రభుత్వం అన్ని విధాలుగా రేవతీపతిగారి కుటుంబానికి అండగా నిలబడడానికి పూర్తిగా కృషి చేస్తుందని మనవి చేస్తున్నాను. డాక్టర్ కొర్ల రేవతీపతి గారి మరణం పట్ల ప్రవేశపెట్టబడిన ఈ సంతాప తీర్మానాన్ని సభలో సభ్యులందరూ బలపరచవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు (కుప్పం): అధ్యక్షా, టెక్కలి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కొర్ల రేవతీపతిగారు 50 సంవత్సరాలు కూడా నిండక మునుపే గుండెపోటుతో చనిపోవడం చాలా బాధాకరం . అందులో ఇటువంటి సంఘటనలు చాలా అరుదుగా జరుగుతుంటాయి. ఎమ్మెల్యేగా ఎన్నికై, ఈ సభలో ఓత్

కూడా తీసుకోక మునుపే చనిపోవడం చాలా బాధేస్తోంది. గతంలో కూడా 1984 లో హైదరాబాదులో నారాయణరావుగారు ఇలాగే ఎన్నికలలో గెలిచిన తర్వాత చనిపోవడం జరిగింది. రేవతీపతిగారి మృతి పట్ల తెలుగుదేశం పార్టీ తరపున మేము ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము. ఆయనకు భార్య, ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు వున్నారు. ఆయన శ్రీకాకుళం జిల్లా, మెరియాపుట్టి మండలం, సుర్జిని గ్రామంలో డిసెంబర్ 07, 1959 న జన్మించారు. వైద్య వృత్తి చేయాలనే ఉద్దేశ్యంతో ఆయన డిహెచ్‌యంయస్, యంఆర్‌యస్‌హెచ్ పట్టాలు తీసుకుని 1985, ఫిబ్రవరి మూడో తారీఖున పలాసలో సత్యనారాయణ నర్సింగ్ హోమ్‌ను పెట్టి, అప్పటి నుంచీ సేవలందిస్తూ వచ్చారు. 1996 లో రాజకీయాలలోకి రావడం, 1999 లో మొట్టమొదటిసారిగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా టెక్కలి నుంచి పోటీ చేసి గెలిచారు. అంతేగాకుండా ఆయన మంచి వక్తగా కూడా గుర్తింపు పొందారు . ఆయన శాసనసభలో ప్రజాసమస్యల మీద మాట్లాడినపుడు, ఆయనకు **Best Spokesman** అవార్డు ఇవ్వడం జరిగింది. మనమందరమూ ఓత్ తీసుకునే సమయంలో చూడకుండా పోవడం, తాను ఓత్ తీసుకోక ముందే చనిపోవడం చాలా బాధేస్తోంది. వారి మరణం పట్ల తెలుగుదేశం పార్టీ సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజే సుకుంటూ, వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఈటెల రాజేందర్ (హుజూరాబాద్): అధ్యక్షా, మనతోబాటే 2009 ఎన్నికలలో గెలిచి, ఈ శాసనసభలో ఎంతోఉత్సాహవంతమైన వాతావరణంలో ప్రమాణ స్వీకారం చేయవలసిన మన సహచర శాసనసభ్యుని మరణం పట్ల తెలంగాణా రాష్ట్ర సమితి దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తోంది. వారు ఒక రాజకీయ నాయకుడే గాకుండా ఒక ప్రజల డాక్టర్‌గా పలాసలో సత్యనారాయణ మెమోరియల్ ట్రస్ట్ పేరిట కొన్ని లక్షల మందికి వైద్య సేవలు అందించిన విషయం మనందరికీ తెలుసు . అదే విధంగా వారు విద్యావ్యాప్తి కోసం అనేక విద్యా సంస్థలను ఏర్పాటు చేసి, సామాన్య ప్రజానీకం యొక్క బిడ్డలకు విద్యనందించాలనే తపనతో పని చేసిన వ్యక్తి డాక్టర్ కొర్ల రేవతీపతిగారు. వారి మృతిపట్ల తెలంగాణా రాష్ట్ర సమితి తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తోంది.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, సభానాయకులు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని నేను హృదయపూర్వకంగా సమర్థిస్తున్నాను. డాక్టర్ కొర్ల రేవతీపతిగారు శ్రీకాకుళం జిల్లాకు చెందిన వారు. 1985 లో శ్రీకాకుళం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా నేను పని చేస్తున్న రోజుల్లో మొట్టమొదటిసారిగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వ్యక్తి ఆయన . ఒక కుగ్రామంలో జన్మించినా స్వతహాగా ఉత్సాహవంతుడైన రేవతీపతిగారు అనతికాలంలోనే డాక్టర్‌గా, ఒక సామాజిక కార్యకర్తగా , తర్వాత శాసనసభ్యునిగా మంచి పేరు ప్రతిష్టలు సంపాదించుకున్న వ్యక్తిగా, జిల్లాలో అందరికీ ప్రీతిపాత్రమైన వ్యక్తిగా అందరి దృష్టిని ఆకర్షించగలిగారని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈయనకు 1991 లో ఒక కిడ్నీ పాడైపోయినపుడు, ఇతని సోదరుడు కిడ్నీ ఇస్తే దాన్ని ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయడం జరిగింది. తదుపరి ఇంతకాలం వరకూ ఆయన ఆరోగ్యంగానే వుంటూ వచ్చారు. మొన్ననే ఎన్నికలలో ఎంతో ఉత్సాహంగా కాంగ్రెస్ పార్టీ తరపున టెక్కలి నుంచి పోటీ చేసి గెలుపొందడం జరిగింది. నియోజవర్గమంతా సంబరాలు చేసుకున్నారు. తదుపరి జరిగిన సమీక్షా సమావేశంలో కూడా రేవతీపతిగారు పాల్గొనడం జరిగింది. పార్టీ తరపున గానీ, ప్రభుత్వం తరపున గానీ జరిగిన కార్యక్రమాలలో పాల్గొని, నియోజకవర్గంలో తాను అధ్యయనం చేసిన అనేక అంశాలను ఆ కొద్దికాలం జరిగిన సమీక్షలో ప్రస్తావించిన తీరును చూసినపుడు – ఈ అయిదు సంవత్సరాల కాలంలో ఇతను నియోజకవర్గ ప్రజల మన్ననలను పూర్తి స్థాయిలో పొందగలరనే అభిప్రాయం నాకు కలిగిందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

నియోజకవర్గంలో కలిగిన బాధ ఏమంటే – శాసనసభకు ఎన్నికైన తర్వాత ప్రమాణస్వీకారం చేయడానికి శాసనసభకు రావలసిన సమయానికి అక్కడ స్మశానంలో, అదే సమయంలో అతని చితికి నిప్పుపెట్టవలసిన సందర్భం రావడంతో మాగుండెలన్నీ కరిగిపోయాయని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. బహుశా ఇలాంటి సందర్భాలు, ఏ రాష్ట్రంలో, ఏ చట్టసభలో కూడా వచ్చి వుండవని అనుకుంటున్నాను. ప్రమాణ స్వీకారం చేయవలసిన సమయానికి అక్కడ స్మశానంలో చితికి నిప్పు పెట్టే సందర్భం చాలా బాధాకరమైంది. ఈయనకు ముగ్గురు కుమార్తెలు, అందులో ఒక కుమార్తెకు వివాహం జరిగింది. ఒక కుమారుడు కూడా వున్నాడు, అతనిది పదో తరగతి చదివే వయస్సు . ఇంతకు ముందే సభానాయకులు చెప్పారు, రేవతీపతిగారి కుటుంబానికి పార్టీ తరపునగానీ, ప్రభుత్వం తరపున గానీ అన్ని రకాలుగా సహాయసహకారాలు అందిస్తామన్నారు. వారి కుటుంబానికి ఒక అవకాశం ఇచ్చి, ఆ ప్రాతినిథ్యాన్ని నిలబెట్టాలనే కోరిక ఆ నియోజకవర్గ ప్రజలకుంది. ఆ నియోజకవర్గ ప్రజలకే కాదు, ఆ జిల్లామొత్తంగా ఈ కోరిక వుంది. ఇక్కడ వివిధ రాజకీయ పార్టీలున్నాయి, వారివారి విధానాలు వారికుంటాయి. అంత లోతుగా నేను వెళ్లను గానీ, గడచిన అనేక సందర్భాలలో ఈవిధంగా చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు వారివారి నియోజకవర్గాలకు ప్రాతినిథ్యం కల్పించాలనే సదుద్దేశ్యంతో, అన్ని రాజకీయ పార్టీలు కూడా గౌరవించి, ప్రాతినిథ్యం కల్పించే అవకాశాలు ఇచ్చారు. సభలో వున్న ఆయా పార్టీల నాయకులందరూ ఈ విషయంపై ఆలోచించాలని కోరుతున్నాను. ఇది నా తరపున విజ్ఞప్తి మాత్రమే. అన్ని పార్టీల నాయలకులను హృదయపూర్వకంగా కోరుతున్నాను. వారి కుటుంబం నుంచి ఎవరికైన ప్రాతినిథ్యం ఇస్తే వారి ఆత్మకు శాంతి చేకూరుతుంది. నియోజకవర్గ ప్రజల ఆకాంక్ష కూడా నెరవేరుతుందని భావిస్తూ, సభానాయకులు ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని హృదయపూర్వకంగా సమర్థిస్తూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతుని కోరుతున్నాను. ధన్యవాదాలు .

ఉ. 10.50

శ్రీ బండారు సత్యానందరావు(కొత్తపేట): అధ్యక్షా, ఈ రోజు 11 వ శాసనసభలో నాతోబాటు నా సహచర శాసనసభ్యుడిగా వుండి, మొన్న 13 వ శాసన సభకు ఎన్నికై, మొన్నటి రోజున మాతోబాటు ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాలుపంచుకోవలసిన మిత్రుడు రేవతీపతి గారు అదే రోజున వారు అకాల మరణం చెందినందున అంత్యక్రియలు జరగడమనేది చాలా బాధాకరంగా వుంది. ఆయన మృతికి నివాళులర్పిస్తూ ఈ రోజు సంతాప తీర్మానంపై మాట్లాడాల్సి రావడం కూడా చాలా దురదృష్టకరం. రేవతీపతి గారు 11 వ శాసనసభకు ఎన్నికైనప్పుడు తొలిరోజే ప్రమాణ స్వీకారం రోజున నాతోబాటు ఒకే బెంచీపై కూర్చున్నారు. ఆ రోజులు ఇప్పటికీ నాకు గుర్తుకొస్తున్నాయి. ఆయన చాలా కలుపుగోలు మనిషి, మంచి స్నేహపాత్రుడు, మంచి వక్త. అసెంబ్లీ విషయాల్లో కూడా చాలా చురుగ్గా పాలుపంచుకునేవాడు. టెక్కలి నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజానీకానికి వైద్యం చేయాలని, పేద ప్రజలందరికీ కూడా వైద్య సేవలందించి ఎంతో పేరుప్రతిష్టలు సంపాదించుకున్నారాయన. అటువంటి రేవతీపతి గారు, 1999 లో, 2009 లో రెండుసార్లు రాజకీయ ఉద్దండుల మీద పోటీ చేసి గెలుపొందడం జరిగింది. అటువంటి మంచి మిత్రుడు, పేద ప్రజలకోసం పాటు పడే వ్యక్తి, సామాజిక సేవలో పాలుపంచుకునే వ్యక్తి అకాల మరణం చెందడం పట్ల మేమందరం వ్యక్తిగతంగాను, అదే విధంగా ప్రజారాజ్యం పార్టీ తరపున వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు, టెక్కలి నియోజకవర్గ ప్రజానీకానికి మా సానుభూతిని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

جناب سید احمد پاشاہ قادری: جناب اسپیکر صاحب! ڈاکٹر کے۔ریوتی پتی صاحب کی موت پر ایوان میں قائدِ ایوان مقننہ نے جو قراردادِ تعزیت پیش کی ہے، ایم۔آئی۔ایم۔ پارٹی کی طرف سے میں اس کی تائید کرتا ہوں کیونکہ ڈاکٹر ریوتی پتی صاحب دوسری مرتبہ منتخب ہوئے تھے، اور میں نے اخبار میں پڑھا کہ ان کے گردے بھی خراب تھے، اور انہی کے بھائی نے انہیں گردہ دیا تھا جس پر وہ زندگی گزار رہے تھے۔ ہاؤز میں یقیناً اس موت پر جو کہ الیکشن کے بعد حلف لینے سے پہلے واقع ہوئی ہے، ایک افسوس ناک بات ہے، میں ایم۔ آئی۔ایم۔ پارٹی کی طرف سے ڈاکٹر ریوتی پتی صاحب کے افرادِ خاندان سے اظہارِ ہمدردی کرتا ہوں اور اس تعزیتی قرارداد کی تائید کرتا ہوں۔

శ్రీ కె. మురళీమోహన్ (రాజాం): అధ్యక్షా, డా. కె. రేవతీపతి గారి అకాలమరణం పట్ల నేనే కాదు, మా జిల్లాలో ప్రతి వ్యక్తి కూడా చాలా బాధపడటం జరిగింది. ఆయన మొదట కాంగ్రెస్‌లో వుండి చాలా చురుగ్గా పాల్గొనేవారు. తరువాత ఆయన తెలుగుదేశం పార్టీకి కొంతకాలం దూరమైనా, మళ్లా మా కాంగ్రెస్ పార్టీ గూటికి రావడం, మంచి వక్తగా మా అందరి మన్ననలను పొందడం, అదేవిధంగా జిల్లాలో ఎక్కడికి వెళ్లినా, ఏ టాపిక్ గురించి మాట్లాడినా చాలా స్పష్టంగా ప్రతి విషయాన్ని ప్రజలకు అర్థమయ్యేట్టు మాట్లాడటం, అదేవిధంగా ఆయన నడవడిక కూడా ఒక సంఘ సంస్కర్తలాగా వుండేది. ఆయన మొన్న ఎన్నికల్లో గెలవడం, ప్రస్తుతం మన మధ్య లేకపోవడం పట్ల మేము చాలా బాధపడుతున్నాం. ఆయన, టెక్కలి నియోజకవర్గ ప్రజలకు చాలా మంచి కార్యక్రమాలు చేయాలి.. మురళీ ఈ అవకాశం నాకొచ్చింది, మన ముఖ్యమంత్రి గారు చాలా మంచి కార్యక్రమాలు చేస్తున్నారు, టెక్కలి చాలా వెనుకబడి వుంది, కాబట్టి ఖచ్చితంగా ఈ ప్రభుత్వంలో అందరికీ అందుబాటులో వుండే మంచి మంచి కార్యక్రమాలు ప్రభుత్వం ద్వారా చేయించుకుంటానని నాకు వ్యక్తిగతంగా చెప్పడం జరిగింది. మరి అలాంటి వ్యక్తి ఇక్కడకి రాకపోవడం పట్ల మేం గాని, మా జిల్లావాసులు గాని చాలా బాధపడుతున్నాం. అదేవిధంగా, ఆయన ఒక కాలేజీని కూడా ఎస్టాబ్లిష్ చేయడం జరిగింది. ఆయన డాక్టర్‌గా కూడా పరిచయస్తులు. టెక్కలి చుట్టుప్రక్కల వున్న దాదాపు పది, పన్నెండు మండలాల ప్రజలు ఆయన దగ్గర ఉచితంగా వైద్యం పొందడం జరిగేది. కొన్ని వేల మంది వచ్చి, వారు ఆ రోజు బాధపడటం చూసాం. వ్యక్తిగతంగా నేను కూడా హాజరయ్యాను. మా నాయకులు కూడా హాజరయ్యారు. మేము చాలా బాధపడ్డాం. అందుకోసం మన ముఖ్యమంత్రి గారు వారి కుటుంబాన్ని, టెక్కలి నియోజకవర్గ ప్రజలను ఆదుకుంటామని చెప్పడం జరిగింది. ఆ విధంగా వారి కుటుంబానికి ధర్మాన ప్రసాదరావు గారు ఏం చెప్పారో, దాన్ని కూడా ప్రతిపక్ష నాయకులు ఒకసారి ఆలోచించాలని నా ద్వారా కూడా కోరుకుంటూ వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి బి. సత్యవతి (ఆముదాలవలస): అధ్యక్షా, సౌమ్యులు, మంచి డాక్టర్‌గా పేరు తెచ్చుకున్న డా. కొర్ల రేవతీపతి గారి ఆకస్మిక మరణం తీరని లోటు అధ్యక్షా. ఆయన 31 వ తేదీన విశాఖ హాస్పిటల్‌లో చేరే ముందు రోజు అంటే 30 వ తేదీన జిల్లాలో ధర్మాన ప్రసాదరావు గారి అధ్యక్షతన జరిగిన రెవ్యూ మీటింగ్‌లో పాల్గొని, అదే రోజు సాయంత్రం పార్టీ కార్యక్రమంలో కూడా మాతోబాటు పాలుపంచుకుని, తన నియోజకవర్గ సమస్యల్ని అనర్గళంగా ఉద్ఘాటించిన రేవతీపతిగారు మర్నాడే హాస్పిటల్‌లో జాయినయ్యారంటే మేమందరం కూడా తేరుకోలేకపొయ్యాం. ఆయన తన నియోజకవర్గంలోని ఎన్నో సమస్యల్ని పరిష్కరించాలని తహతహలాడేవారు. వక్తగా మంచి పేరు తెచ్చుకున్నారు. ఇప్పుడు కూడా జరిగిన త్రిముఖ పోటీలో గెలుపొంది

శాసనసభలో మంచి వక్తగా, మనతో శాసనసభ్యునిగా మంచి పేరు తెచ్చుకుంటారని ఎంతో ఆశించాం. టెక్కలి ప్రజల ఆశాజ్యోతిగా వెలిగి, అంతలోనే ఆ జ్యోతి ఆరిపోవడం, ప్రజలు తట్టుకోలేనిది. డా. రేవతీపతి గారి ఆత్మకు శాంతికలగాలని భగవంతుణ్ణి కోరుతూ, వారి కుటుంబాన్ని అన్ని వేళలా ఆదుకుంటారని, న్యాయం చెయ్యాలని చెప్పి కోరుకుంటూ, వారి కుంటుంబానికి ధర్మాన ప్రసాదరావు గారు ఏదైతే ప్రతిపాదించారో దాన్ని అన్ని ప్రతిపక్షాల నాయకులు ఆలోచించి, ఆ కుటుంబానికి న్యాయం చేయాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. మల్లేష్ (బెల్లం): అధ్యక్షా, మన సహచర శాసన సభ సభ్యులు టెక్కలి నియోజకవర్గంలో అక్కడి ప్రజల మన్ననలను పొంది, శాసనసభ్యునిగా ఎన్నికైనటువంటి రేవతీపతి గారి మరణం నిజంగా దుఃఖకరమైనటువంటిది, బాధాకరమైనది. ఇలాంటి దుస్సంఘటన ఎవ్వరికీ జరగడానికి వీల్లేదు, దురదృష్టవశాత్తూ అలాంటి సంఘటన జరిగింది. వారి మరణంపట్ల మన సభాపతి, మన ముఖ్యమంత్రి గారు సభానాయకుడు ప్రవేశపెట్టినటువంటి తీర్మానాన్ని బలపరుస్తూనే భారత కమ్యూనిస్టు పార్టీ పక్షాన మా ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని వారి కుటుంబానికి వ్యక్తంచేయడం జరుగుతోంది. ఇందాక ధర్మాన ప్రసాదరావు గారు చెప్పినట్లు వారి కుటుంబంలో ఎవరికైనా శాసనసభ స్థానానికి పోటీ చేయడానికి అవకాశం కల్పించవలసినటువంటి అవసరమనేటువంటిది వుంటుంది. అలాంటి సాంప్రదాయం గతంలో అనేకమందికి మన శాసనసభలో వుండేటువంటి ప్రతిపక్ష పార్టీలకు సంబంధించినటువంటి వారు సహృదయంతో సహకరించినటువంటి సందర్భాలున్నాయి. అందువలన మా పార్టీ తరపున వారికి ఎలాంటి ఆటంకాలు లేకుండా సహకరిస్తామని, రేవతీపతి గారి మరణం పట్ల ప్రగాఢమైనటువంటి సంతాపాన్ని, సానుభూతిని వ్యక్తం చేస్తూ, మేము మా సహకారాన్ని వారి కుటుంబానికి అందిస్తామని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.
ఉ.11.00

శ్రీ జె. జగన్నాయకులు(పలాస): అధ్యక్షా, 13వ శాసనసభకు జరిగిన ఎన్నికల్లో శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గంనుండి డాక్టర్ రేవతీపతిగారు పోటీచేసి 1800 ఓట్ల మెజార్టీతో గెలుపొందిన ఆనందం ఎక్కువసేపు మిగలలేదు. ప్రమాణస్వీకారం చేయవలసిన రోజునే వారి దహనసంస్కారాలు జరగడం మా జిల్లా ప్రజలు, వారి నియోజకవర్గ ప్రజలు ఎంతో విచారించదగ్గ విషయం. వారు విద్యార్ధి దశలో ఉన్నప్పుడు పలాస కాలేజ్‌లో నాకంటే ఒక్క సంవత్సరం సీనియర్. వారు వైద్యునిగా అనేకమంది పేద ప్రజలకు సేవలందించారు. మాజీ పార్లమెంట్ సభ్యులు కణితి విశ్వనాధంగారి శిష్యులుగా వారు కాంగ్రెస్‌పార్టీలో చేరి కాంగ్రెస్‌పార్టీకి అనేక విధాలుగా సేవలందించారు. 1999లో తెలుగుదేశం పార్టీ తరపున టెక్కలి నియోజకవర్గంనుండి ఎన్నికవటం జరిగింది. వారి నియోజకవర్గంలో అనేక రకాలైన అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ఆ నియోజకవర్గ ప్రజలకు సేవలందించారు. వారిని బెస్ట్ స్పీకర్‌గా గుర్తించటం జరిగింది. 2004లో వారు ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీచేసి తక్కువ మెజారిటీతో ఓడిపోవటం జరిగింది. మరల కాంగ్రెస్ గూటికి చేరి 2009లో పోటీచేసి గెలుపొందారు. ఈసారి మరింత ఎక్కువగా ప్రజలకు సేవచేద్దామనే వారి ఆశ నెరవేరలేదు. మా జిల్లా చరిత్రలో 10 స్థానాలకుగాను 9 స్థానాలు గెలుపొందిన దాఖలాలు లేవు. ఈసారి ఆవిధంగా గెలిచిన ఆనందంలో ఉన్న సమయంలో వారు చనిపోవటం మా అందరికీ ఎంతో విషాదాన్ని మిగిల్చింది. వారి కుటుంబాన్ని ముఖ్యమంత్రిగారు ఆదుకోవాలని కోరుతున్నాను. ఆ కుటుంబం మరల ప్రజలకు సేవచేసే అవకాశం కల్పించాలని మా మంత్రివర్యులు ధర్మాన ప్రసాదరావుగారు తెలియచేశారు. దానికి ప్రతిపక్ష నాయకులు కూడా

సహకరించాలని కోరుతున్నాను. ఆ నియోజకవర్గ ప్రజలకు, జిల్లా ప్రజలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నాను.

శ్రీ జి. కిషన్‌రెడ్డి(అంబర్‌పేట): అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గంనుండి ఇటీవలి శాసనసభ ఎన్నికల్లో మనతోపాటు గెలిచి, సర్టిఫికెట్ కూడా తీసుకుని, హైదరాబాద్‌లో ప్రమాణస్వీకారానికి సిద్ధమైన వ్యక్తి డాక్టర్ రేవతీపతిగారి ఆకస్మిక మరణం దురదృష్టకరమైనది. వారు గత కొన్ని రోజులుగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారు. కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ జరిగిన తరువాత అనేక రకాలుగా ఆరోగ్యపరమైన ఇబ్బందులు తలెత్తటానికి అవకాశం ఉన్నప్పటికీ డాక్టర్‌గా ప్రజా సేవ చేస్తూ ప్రజలలో తనకంటు ఒక స్థానాన్ని సంపాదించుకోవటంతో టెక్కలి నియోజకవర్గంనుండి ఇటీవల జరిగిన ఎన్నికల్లో గెలిచి ప్రమాణస్వీకారం చేయకుండానే మృతిచెందటం నిజంగా చాలా బాధాకరం. వారి మృతికి భారతీయ జనతా పార్టీ తరఫున ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తూ, వారి కుటుంబానికి మా సానుభూతిని వ్యక్తంచేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాని భగవంతుని ప్రార్థిస్తూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ టి. జి. వెంకటేష్(కర్నూలు): అధ్యక్షా, డాక్టర్ రేవతీపతిగారు డాక్టర్ వృత్తిని నిర్వహిస్తూ ఎంతోమంది జీవితాలను కాపాడిన వ్యక్తి. వారి ఆకస్మిక మృతి అందరికీ బాధను కలిగించినది. వెనుకబడిన ప్రాంతంనుండి వచ్చిన రేవతీపతిగారు ఎప్పుడూ వెనుకబడిన ప్రాంతాలగురించే మాట్లాడేవారు. ఆంధ్రప్రాంతంలోని కొన్నిచోట్ల పేదరికం ఉన్నదని, ప్రజలు గంజిత్రాగి బ్రతుకుతున్నారని నేను చెప్పినప్పుడు వారు నాతో మాట్లాడారు. వారి ప్రాంతంలో ఉన్న వెనుకబడిన ప్రాంతాలను గుర్తించినందుకు కృతజ్ఞతలు చెప్పిన మంచి వ్యక్తి ఆయన. అంత మంచి వ్యక్తి ఈనాడు మనతో లేడు. వారి కుటుంబంలో రాజకీయంగా అనుభవం కలిగినవారు ఎవరైనా ఉంటే వారిని ఎమ్.ఎల్.ఎ.గా ఈ సభకు తీసుకురావటానికి అందరూ కృషిచేయాలని కోరుతున్నాను. ప్రతి సంవత్సరం అందరు శాసనసభ్యులకు స్పీకర్‌గారు మెడికల్ టెస్ట్‌ను కంపల్సరీగా చేయించే విధానం ఉండాలి. ఎందుకంటే చాలామంది చక్కగా ఉన్నాము, ఆరోగ్యంగా ఉన్నామని అనుకుంటారు. కాని అటువంటివారు కూడా కొన్ని కారణాల రీత్యా ఆకస్మికంగా మృతి చెందటానిక అవకాశం ఉన్నది. అందరూ ఆరోగ్యంగా ఉంటే వారి ఆత్మకు శాంతి కలుగుతుందని తెలియచేస్తూ నాకు ఇచ్చిన ఈ అవకాశానికి ధన్యవాదాలు తెలియచేస్తూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ ధర్మాన కృష్ణదాస్‌నర్సన్నపేట): అధ్యక్షా, డాక్టర్ రేవతీపతిగారి అకాల మరణం యావత్ శ్రీకాకుళం జిల్లాను కదిలించింది. వారు ఎమ్.ఎల్.ఎ.గా గెలిచిన వెంటనే చనిపోయినందుకు మేమందరం చాలా బాధపడుతున్నాము. వారు మాతో అత్యంత సన్నిహితంగా ఉండేవారు. విద్యార్థి దశనుండే వారు యువజన కాంగ్రెస్‌లో ఉంటు తన తాలూకా చతురతతో, వాక్చాతుర్యంతో అందరినీ మెప్పిస్తూ మంచి ప్రజా నాయకునిగా వారు గుర్తింపు పొందారు. వైద్య వృత్తిని నమ్ముకుని వారి తండ్రిగారి పేరుమీద ఒక నర్సింగ్ హోమ్‌ను నెలకొల్పి, విద్యాసంస్థలను స్థాపించి ప్రజలకు సేవ చేయటం జరిగింది. వారి తండ్రి ఉపాధ్యాయుడు, చాలా సమర్థత కలిగినవారు. టి.డి.పి. పార్టీలో ఎన్నికై ఒక మంచి స్పీకర్‌గా అందరి మన్ననలను పొందిన మంచి నాయకుడు వారు. మొన్న జరిగిన ఎన్నికల్లో గౌరవ ముఖ్యమంత్రిగారు టెక్కలినుండి వారికి శాసనసభ సీటు ఇచ్చినప్పుడు వారి చతురతతో అందరినీ కూడకట్టుకుని స్వల్ప ఆధిక్యంతో గెలుపొందారు. ఈనాడు అందరం కలసి జిల్లా అభివృద్ధికి పనిచేయాలనుకుంటున్న తరుణంలో వారు చనిపోవటం నిజంగా తీర్చలేని లోటు. రేవతీపతిగారు

వృత్తిరీత్యా డాక్టర్ అయినప్పటికీ ప్రజలకు సేవచేసే దిశగా అందరి మన్ననలను పొందిన మంచి వ్యక్తి. తన రాజకీయ చతురతతో టెక్కలిలో విజయం సాధించటం జరిగింది. ఈరోజు మనతోపాటు ఈ శాసనసభలో ఉండవలసిన వ్యక్తి అకాల మరణం పొందటం, తాను ప్రమాణస్వీకారం చేయవలసిన రోజే చనిపోవటం బాధాకరం. తను లేని లోటు ఊహించటానికే బాధగా ఉన్నది. ఎమ్.ఎల్.ఎ.లుగా ఎన్నికైన తరువాత మేమందరం కలసి శ్రీశైలం వెళ్లాము. శ్రీశైలంలో దైవ దర్శనం చేసుకుని జిల్లా అభివృద్ధి కోసం పనిచేద్దామని అనుకున్న మంచి తరుణంలో వారు మరణించటం, మాతో లేకపోవటం నిజంగా తీర్చలేని లోటు.

గౌరవ ముఖ్యమంత్రివర్యులు ప్రతిపాదించిన ఈ తీర్మానాన్ని బలపరుస్తూ రాబోయే కాలంలో వారి కుటుంబానికి రాజకీయ స్థానాన్ని కల్పించి ప్రజలకు సేవచేసే అవకాశాన్ని కల్పించాలని ముఖ్యమంత్రిగారిని, ప్రతిపక్ష నాయకులను కోరుతున్నాను. దీనిపై ఆలోచనచేసి ఏ మాత్రం అవకాశం ఉన్నప్పటికీ వారి కుటుంబానికి అవకాశం కల్పించాలని హృదయపూర్వకంగా అభ్యర్థిస్తూ ఈ తీర్మానానికి సంపూర్ణ మద్దతు తెలియచేసుకుంటూ, వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ జె. రంగారెడ్డి(మిర్యాలగూడ): అధ్యక్షా, టెక్కలి శాసనసభ్యులు రేవతీపతిగారి అకాల మరణంపై గౌరవ ముఖ్యమంత్రిగారు సభలో ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్నీ మా పార్టీవైపునుండి బలపరుస్తూ వారి మరణానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నాను.
ఉ.11.10

రేవతీపతిగారి మరణం పట్ల నేను ప్రగాఢ సంతాపాన్ని తెలియ చేస్తున్నాను. చావు ఎవరికైనా తప్పదు. ఆయన ఎన్నికైన తరువాత ప్రమాణస్వీకారం చేయకుండా చనిపోవడమనేది చాలా బాధాకరము. మద్య వయస్సులో చనిపోవడం చాలా దురదృష్టకరము. ఆయన డాక్టర్‌గా ప్రజలకు వైద్య సేవలు అందించి, మంచి నాయకులుగా ఆ నియోజక వర్గంలో పేరు తెచ్చుకున్నారని మేము విన్నాము. గౌరవ మంత్రి శ్రీ ధర్మాన ప్రసాదరావుగారు చేసిన సూచనను, ప్రతిపాదనను మా పార్టీ అధిష్టానికి తెలిపి , ఆ నిర్ణయం తెలియ చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా మరొకసారి వారికి ప్రగాఢ సంతాపాన్ని వారి కుటుంబానికి తెలియ చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. జైపాల్ యాదవ్(కల్వకుర్తి)ః అధ్యక్షా, భగవద్గీతలో శ్రీకృష్ణ భగవానుడు ఈ క్రింది విధంగా చెప్పడం జరిగింది.

జాతస్యహి ధృవో మృత్యు:
ధృవం జన్మ మృతస్యచ
తస్మాదపరిహార్యేర్థే
నత్వం శోచితు మర్హసి

ఇది జీవన రహస్యం , జన్మరహస్యం . పుట్టిన ప్రతి వ్యక్తీ ఎప్పుడో ఒకసారి గిట్టక తప్పదు. గిట్టిన ప్రతి జీవి మరల జన్మించక తప్పదు. అది మనందరికీ వర్తిస్తుంది. ఈ భూమి మీద కాని సముద్రంలో కాని ఆకాశంలో కాని మనుష్యులతో పాటు సంచరించే 84 లక్షల జీవులకు ఇది వర్తిస్తుంది. డా.రేవతిపతి మరణం పట్ల మేము కూడా చాలా చింతిస్తున్నాము. పదకొండవ శాసనసభలో వారు తెలుగుదేశం పార్టీ నుండి పోటీ చేసి ఎమ్.ఎల్.ఎ.గా గెలుపొందారు. మేము అటు (అధికారపక్షం) వైపు ఉండడం జరిగింది. మేము బెంచ్‌మేట్స్‌ము. చాలా సాత్వికుడు, మంచి వ్యక్తి, మంచి విద్యావంతుడు. ఆయన సమయస్ఫూర్తితో ప్రవర్తించే వ్యక్తి. ఆయన ప్రమాణ స్వీకారం చేసే ముందు రోజు మరణించడం చాలా దురదృష్టకరము. వారు ఈ రోజు స్వర్గంలో ఉన్నారో, ఎక్కడ ఉన్నారో కాని వారి ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబసభ్యులకు నా తరపున మా అందరి తరపున ప్రగాఢమైన సానుభూతిని , సంతాపాన్ని తెలియచేస్తున్నాను. వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. శ్రీనివాసరావుః అధ్యక్షా, టెక్కలి శాసనసభ్యులు డా. రేవతిపతిగారు మృతి చెందడం మా అందరికీ చాలా బాధ వేసింది. నియోజక వర్గంలో ఎంతోమంది సమర్థులైన నాయకులు ఉన్నప్పటికీ శాసనసభకు ఎన్నికయ్యే అవకాశం కొంతమందికి మాత్రమే లభిస్తుంది. రాజకీయాలలో అది ఒక అరుదైన అవకాశం . ఎన్నికైన తరువాత నియోజక వర్గ ప్రజలకు సేవ చేయాలనే భావన ప్రతి ఒక శాసనసభ్యునికి ఉంటుంది. 1999లో శాసనసభ్యునిగా ఉన్నప్పుడు పరిచయాలు బాగా ఉండేవి. ఎవరినీ నొప్పించని మనస్తత్వము. మృదుస్వభావి. ఇప్పుడు ప్రమాణ స్వీకారం చేయకుండానే అసెంబ్లీకి రాకుండానే మృతి చెందడం చాలా బాధాకరము. అటువంటి సంఘటన జరగడం చాలా దురదృష్టకరము. వెంకటేష్‌గారు చెప్పినట్లు ప్రతి ఒక్క శాసనసభ్యుడు ఆరోగ్యం మీద శ్రద్ధ తీసుకొని, ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం చాలా తప్పనిసరి . ఆయన మృతి పట్ల, వారి కుటుంబానికి సంతాపాన్ని తెలియ చేస్తూ ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ శత్రుచర్ల విజయ రామరాజుః అధ్యక్షా, డా.కె. రేవతిపతిగారు టెక్కలి శాసనసభ్యులు జనప్రియ నేత. వారి మరణం శ్రీకాకుళం జిల్లాకే కాకుండా ఆంధ్రరాష్ట్రానికి కాంగ్రెసు పార్టీకి తీరని లోటని మనవి చేస్తున్నాను. జాతస్య మరణం ధృవం అన్నారు. పుట్టిన ప్రతి ప్రాణికి మరణం తప్పదు. కాని అతి చిన్న వయసులోనే శాసనసభ్యుడిగా ఒక అఖండమైన విజయాన్ని సాధించారు. ఆ విజయాన్ని సొంతం ఆస్వాదించకుండానే, నియోజక వర్గ ప్రజల సంబరాలు ఆరంభదశలో ఉండగానే మృత్యువు ఆయనను కబళించి వేసింది. మృత్యువు ఎంత క్రూరమైనదో మరొకసారి రుజువైంది. 1999లో ఆయన శాసనసభ్యుడిగా పని చేయడం జరిగింది. అప్పుడు నేను కూడా వారితోపాటు శాసనసభ్యుడిగా ఉన్నాను. వారు ఎంతో సమర్థవంతంగా శాసనసభ్యునిగా విధులు నిర్వర్తించారు. వారు రాజకీయాలలోనే కాకుండా వృత్తి రీత్యా వైద్యుడుగా పలాస ప్రాంత ప్రజలకు లబ్ధ ప్రతిష్టులు. వారి అంత్యక్రియలకు ముఖ్యమంత్రిగారు నన్ను పంపగా వెళ్లడం జరిగింది. వెనుకబడిన కులాలకు చెందిన నేత రేవతిపతిగారు. ఆయన అంత్యక్రియలకు అశేష ప్రజానీకం హాజరైంది. వారి కుటుంబంలో స్వంత వ్యక్తి మరణించినట్లు వారు బాధ పడుతున్నారు. ఆయన మరణం ఆ జిల్లా ప్రజలను ఎంతగా ప్రభావితం చేసిందో దీని వల్ల అర్థమవుతుంది. శ్రీకాకుళం జిల్లాలో 1962లో అంతకుముందు స్పీకరుగా ఉన్న శ్రీ ఎల్. లక్ష్మీ నరసింహ దొరగారు ఎన్నిక అయినప్పుడు , కౌంటింగ్ జరిగే సమయంలో ఆయన చని పోవడం జరిగింది. వారి విజయ వార్త తెలియకుండానే ఆయన చనిపోయారు. నేను

చిన్నప్పటి నుండి రాజకీయాలతో, కరెంట్ ఈవెంట్సుతో టచ్‌లో ఉండేవాడిని. ముఖ్యమంత్రిగారు వారి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని చెప్పడం చాలా సంతోషం . మిత్రులు ధర్మాన ప్రసాదరావుగారు ఇచ్చిన ప్రపోజల్‌ను, మిగిలిన ఫ్లోర్ లీడర్సు అందరూ సహృదయంతో ఆమోదిస్తారని అనుకుంటున్నాను. వారి కుటుంబంలోని వ్యక్తికి తిరిగి మరల ఒక అవకాశం ఇస్తారని కోరుకుంటూ వారి కుటుంబానికి సానుభూతి తెలియ చేస్తూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. శ్రీనివాసులు(కోడూరు): అధ్యక్షా, పదమూడవ శాసనసభకు ఎన్నికై ఈరోజు మనందరితో ఈ శాసనసభలో కూర్చోవలసిన రేవతిపతిగారు మన మధ్య లేకపోవడం చాలా దురదృష్టకరము. వారి మృతి పట్ల సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నాను.

ఉ.11.20

శోకార్తులైన వారి కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. టెక్కలి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని ఆ నియోజకవర్గ ప్రజలు ఆశతో ఆయనను గెలిపించారు. ఆ ఆశ తీరకుండానే వారు చనిపోవడం బాధాకరమైన విషయం. వారి మృతిపట్ల ప్రగాడ సానుభూతిని తెలియజేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

డా.జె.గీతారెడ్డి: అధ్యక్షా, గౌరవముఖ్యమంత్రి అయిన డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు ప్రవేశపెట్టిన సంతాపతీర్మానాన్ని బలపరుస్తున్నాను. డా.కె.రేవతీపతి గారి హఠాత్ మరణం పట్ల దిగ్భ్రాంతి చెందిన వ్యక్తిని నేను. నాకు ఆయనతో అంతగా పరిచయం లేదు. మొన్నటి సాధారణ ఎన్నికల ఫలితాలను ప్రకటించిన నాలుగు రోజులకు ఆయన మా ఇంటికి వచ్చి తోటి డాక్టర్‌గా మిమ్మల్ని పరిచయం చేసుకోవాలని మీ ఇంటికి వచ్చాను అని అన్నారు. వారు చేసిన మంచి పనులు, మంచి కార్యక్రమాలను గురించి ఆయన నాకు చెప్పారు. వారు చేసిన మంచి కార్యక్రమాలను, మంచి పనులను గురించి విన్న తరువాత నేను చాలా సంతోషించాను. వారు ఒకసారి టి.డి.పి నుండి మరొకసారి కాంగ్రెస్ నుండి ఎం.ఎల్.ఏగా ఎన్నికయ్యారు. మొన్నటి సాధారణ ఎన్నికలలో కూడా ఆ నియోజకవర్గ ప్రజలు ఆయనపై ఎన్నో ఆశలను పెట్టుకొని ఆయనని గెలిపించారు. విధి రాత ఏ విధంగా ఉంటుందో ఎవరికీ తెలియదు. ఒక మహిళగా, పార్టీలకు అతీతంగా నేను ఇప్పుడు ఒక చిన్న సూచనను చేయదలచుకున్నాను. నేను చెప్పే ఈ విషయాన్ని అందరూ గమనించాలని కోరుతున్నాను. మా సభానాయకుడు, ప్రతిపక్షనాయకుడు, చిరంజీవి గారు, జయప్రకాశ్ నారాయణ గారు, ఎం.ఐ.ఎం, టి.ఆర్.ఎస్, కమ్యూనిస్ట్ సోదరులు నేను చెప్పే విషయాన్ని గమనించాలని కోరుతున్నాను. ఒక మహిళగా మిమ్మల్ని కోరేది ఏమిటంటే, రేవతీపతి గారు మంచిపేరు సంపాదించుకున్నారు, ఎంతో సామాజిక సేవ చేశారు. ప్రజల మన్ననలను పొందారు. ఆ నియోజకవర్గ ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకొని ఆయనను గెలిపించారు. దురదృష్టవశాత్తు ఆయన అలా వెళ్లిపోవడం జరిగింది. అందువల్ల ఆయన భార్యకే ఎం.ఎల్.ఏ సీటును ఇవ్వాలని కోరుతున్నాను. మా మహిళామణులు కూడా అదే కోరుకుంటున్నారు. అందువల్ల యునానిమస్‌గా అందరూ ఈ ప్రతిపాదనను ఆమోదించాలని సభకు తెలియజేస్తున్నాను.

MR.SPEAKER: "This House places on record its deep sense of sorrow at the demise of Dr.Korle Revatipathi, Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family".

Dr.Korle Revatipathi was born on 7th December, 1958 at Surjinee Village, Meliyaputti Mandal, Srikakulam District. He represented to the Tekkali Assembly Constituency of Srikakulam District during 1999-2003. He was elected as Member of Legislative Assembly to the same constituency in the General Elections held in 2009.

He strived hard for the Welfare of Ryots, Fishermen and for the development of Vamsadhara. He worked hard to solve the problems being faced by the people in his constituency.

He died on 2nd June, 2009 ie., just one day before taking the Oath or Affirmation in the Legislative Assembly.

He was 50 years, and survived with three daughters and one son.

Let us observe two minutes of silence in respect of the departed soul.

(The House then observed silence for two minutes).

## ప్రకటన

## (ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్‌గారు చేయు ప్రసంగం గురించి)

I am to announce to the House that the Governor will address the Members of the Assembly and the Council at 11-00.A.M. on Monday, the 8th June, 2009 in the old Assembly Buildings, later the House will meet at 8-30 A.M. on Tuesday, the 9th June, 2009.

Now the House is adjourned.

(The House then adjourned at 11-25 a.m to meet again at 11-00.A.M. on Monday, the 8th June, 2009 )